20)భైరవి

ప|| నీదాస్యమొక్కటే నిలిచి నమాగలది | శ్రీదేవుడవు నీచిత్తము నాభాగ్యము ||

చ|| అనుష్టానములు గతియని నమ్మి చేసితినా | తనువిది మలమూత్రములప్రోగు |
జనులలో నుత్తమపుజన్మమే నమ్మితినా | వొనర గర్మమనేవోదాన బడితిని ||

చ|| చదువులశాస్త్రములజాడలు నమ్మితినా | పొదలినమతములపోరాట మది |
మదిమదినుండిననామనసే నమ్మితినా | అదియును నింద్రియాల కమ్ముడువోయినది ||

చ|| పుత్రదారధనధాన్యభూములు నమ్మితినా | పాత్రమగురుణానుబంధము లవి |
చిత్రముగ నను గావు శ్రీవేంకటేశ నీవే | పత్రపుష్పమాత్రమే నాభక్తియెల్లా నీకు ||